# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 20 । సెప్టెంబరు । 2025 పేజీలు 6


## పంటల పరిశీలన

బీర్కూర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)
మండలంలోని బీర్కూర్, భైరాపూర్ గ్రామాలు వరి పంట పొలాలను శుక్రవారం ఎడిఎ అరుణ పరిశీలించారు. పంట లకు ఎండాకు తెగులు సోకిందని గుర్తించి రైతు లకు పలు సూచనలు చేశారు. పిలకలు తొడిగె దశలో ఆకులపై పసుపు రంగు మచ్చలు ఏర్పడి, వీటి చుట్టూ డాగు మచ్చలుగా మొదలై అంచుల వెంబడి మట్టల వరకు వ్యాపిస్తాయని తెలిపారు. పసుపు పచ్చ జిగురువంటి బ్యాక్టీ రియా ఎండ వేడిమికి గట్టిపడి చిన్న చిన్న వుండలుగా ఏర్పడతాయన్నారు. నివారణకు నత్ర జని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలని, పొలం నుంచి నీటిని తీసివేయాలన్నారు. ప్లాంటోమైసిన్ 0.2గ్రా ఒకాపర్ ఆక్సీక్లోరైడ్



3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్రిమైసిన్ 0.4గ్రా.ఒకాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా.లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాదవ్ పండరి పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ఫస్ట్ ప్లేస్‌లో నిలపాలి



2



## మరమ్మతు పనుల తనిఖీ

# లెక్క తేలింది.. పరిహారమే తరువాయి..

**2,870 ఎకరాల్లో పంట నష్టం**

**పరిహారం కోసం ఎదురు చూస్తున్న రైతులు**

**రైతును కష్టాలు వెంటాడుతున్నాయి. వ్యయప్రయాసాలకోర్చి శ్రమించినా ఫలితం దక్కడం లేదు. పంట చేతికొచ్చే సమయానికి ఏదోక అవంతరం ఎదురవుతోంది. దీంతో పెట్టుబడి నష్టపోవాల్సి వస్తోంది. పండించిన పైరును చూసి గుండెలావిసేలా రోధించడం పరిపాటిగా మారుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు .. ప్రాజెక్టు నుంచి దిగువకు వదిలిన నీరు.. ఆయకట్టు పరిధిలోని రైతాంగాన్ని దెబ్బతిశాయి.. కాగా, రైతుకు ఊరట కల్గించే అంశం ఏమిటంటే వ్యవసాయాధికారులు పంట ఎన్ని ఎకరాల్లో నష్టపోయింది అంచనా వేశారు. ఆ లెక్కలు ఉన్నతాధికారులకు పంపారు.. ఆ మేరకు కథనం..**

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి).

ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో వరదలు వచ్చాయి. చెరువులు, కుంటలు తెగిపోయి పంటల్లో నీరు చేరింది. మరో వైపు సింగూర్ ప్రాజెక్ట్ నిండడంతో నీటిని దిగువనకు విడుదల చేశారు. మంజీరా పరీవాహక ప్రాంతంలోని వాడి, చీనూర్, నాగిరెడ్డిపేట్, గోలిలింగాల, బంజారా, లింగంపల్లి, తాండూర్, వెంకంపల్లి, జలాల్ పూర్, ఆత్మకూర్, మాటూర్, మసాన్ పల్లి తదితర గ్రామాల్లో ఎక్కువ మొత్తంలో పంటలు నీట మునిగాయి. ఆయకట్టు పరిధిలోని పంటలు పూర్తిగా పాడైపోయాయి. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంట నష్టం సర్వే చేశారు. మండలంలోని 27



గ్రామాల్లో వరి పంట 5,542 ఎకరాలు నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా వేశారు. అనంతరం చేసిన తుది సర్వేలో 2,870 ఎకరాల్లో,2682 రైతులు నష్టపోయినట్లు నిర్ధారించి ప్రభుత్వానికి నివేదించారు.కానీ నివారించిన నష్టానికి మాత్రం ప్రభుత్వం నష్ట పరిహారం ఎంతనో చెప్పకపోవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

## పంట నష్ట వివరాలు పంపించాం

సాయి కిరణ్, మండల వ్యవసాయ అధికారి

**మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగి ప్రవహించడం వలన మండలంలోని వివిధ గ్రామాల్లో పంట నష్ట పోయిన వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. మొత్తం 2870 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు గుర్తించాం. పంట పొలాల్లో వేసిన ఇసుక మెట్టలను ఉపాధి హామీ పనుల ద్వారా తొలిగించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని,ఉపాధి హామీ పనులలో వాటిని తొలిగిస్తారు.**



## మూడు ఎకరాల్లో పంట నష్టం



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో మంజీరా పరివాహక గ్రామాల్లో పంటలు నీటిమునిగిపోయాయి. చీనూర్ గ్రామ శివారులో నా మూడు ఎకరాల పొలం నీట మునిగింది, దానికి తోడు సింగూర్ ప్రాజెక్ట్ నీటిని వదలడంతో ఎక్కువ రోజులు పంటలు నీటిలో ఉండడంతో మొత్తం కుళ్ళిపోయి పాడైపోయింది. ప్రభుత్వం పంట పొలాలు సర్వే నిర్వహించిన ఇప్పటివరకు సహాయం ప్రకటించలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం ప్రకటించాలి కోరుతున్నా

కాంత్ రెడ్డి
భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు

## ఆదుకోవాలి



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట్ గ్రామ శివారులో ఒక ఎకరం పొలం నీట మునిగి మొత్తం పాడైపోయింది.దింతో పెట్టు పడి పెట్టిన పైసలు మీద పడ్డాయి.రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టంపై సర్వే నిర్వహించిది కానీ నష్ట పరిహారం ఇప్పటివరకు ప్రకటించలేదు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి.

కొంటూరి సిద్దిరాములు
గోపాల్ పేట్ గ్రామ రైతు

## షబ్బీర్ అలీ ని కలిసిన మాజీ జెడ్పిటిసి



రామారెడ్డి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) హైదరాబాదులో మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నీ శుక్రవారం మర్యాదపూర్వం కలవడం జరిగింది. మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్ రెడ్డి,రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పళ్ళ నిశాంత్, బండి శ్రీకాంత్, కలవడం జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సదాశివనగర్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండలం ఉత్తునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామ పంచాయతీ యాచారం పరిధిలోని రామ్ సింగ్ నాయక్ తండాలో ఉప వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం ఎల్లారెడ్డి డివిజన్ సామాజిక అధికారి జి.ఠాగూర్, సబ్ యూనిట్ అధికారి పాశం గోవిందరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, లార్వా మరియు ఫీవర్ సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న సందర్భంగా రామ్ సింగ్ నాయక్ తండాలో ప్రతి ఇంటికి లార్వా సర్వే చేయడం జరిగింది. నాలుగు లార్వా పాజిటివ్ నీటి వనరులను తొలగించారు. నీరు తొలగించలేని తొట్టిలలో తిమోఫాస్ మీశ్రమముతో లార్వా దశలను నశింప చేసారు. పెద్ద దోమలను నశింప చేయుటకు ప్రతి ఇంటిలో పైరెత్రమ్ మిశ్రమము స్ప్రే చేయడం జరిగింది. జ్వరంతో బాధపడుతున్న ఎనిమిది మందికి రక్త పరీక్ష, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. 16 మందికి సామాన్య రుగ్మతలకు చికిత్స చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకారంతో ఓపెన్ డ్రైనేజీ లలో తిమోఫాస్ పిచికారీ చేసారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి వెంకట్, ఆరోగ్య కార్యకర్త భాగ్యశ్రీ, సునీత, రేణుక, కళావతి, సంగీత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్లరాంపూర్ లోని విడిసి సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐ కి ఫిర్యాదు

**- జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళి గౌడ్**

**- విడిసి ఆగడాలను ప్రశ్నించడానికి వెళ్తే అరెస్టు అన్యాయం**

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19. (ప్రజాజ్యోతి). విడిసి ఆగడాలను ప్రశ్నించడానికి వెళ్తే అరెస్టుచేయడం అన్యాయంమని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళి గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో వి డి సి సభ్యులు గౌడ కులస్తులపై కక్ష కట్టి దాడులకు పాల్పడుతున్నారన్నారు. గౌడ కులస్తులను విడిసి సభ్యులు రూములో బంధించడం ఎంతవరకు సభబని ప్రశ్నించారు. గౌడ కులస్తులను వేధించిన వీడీసీ సభ్యుల ఇండ్ల ముట్టడికి వెళ్లిన తమను అరెస్టు చేయడం అక్రమమన్నారు. అనంతరం తాళ్ల రాంపూర్ గ్రామ విడిసి సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ సీఐ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా జై గౌడ ఉద్యమం జిల్లా నాయకులు ఉత్తనూరు రామా గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల శేఖర్ గౌడ్, మాచారెడ్డి మండల అధ్యక్షులు బొంబోతుల సురేష్ గౌడ్, గౌరారం ప్రకాష్ గౌడ్ లతోపాటు భారీ సంఖ్యలో గౌడ సోదరులు తరలి వెళ్లారు.

# పది ఫలితాల్లో ఫస్ట్ ప్లేస్‌లో నిలపాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19. (ప్రజాజ్యోతి).
జిల్లా కలెక్టర్ శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ బోధనాభ్యాసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి 250 మంది ఉపాధ్యాయులు బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు తగ్గట్టుగా విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్యలో రాణించగలుగుతారని అన్నారు. పిల్లలకు తరగతి గదిలో అభ్యసన సామగ్రి తప్పనిసరిగా వినియోగించి విద్యా పట్ల ఆకర్షితులను చేయాలని అన్నారు. విద్యార్థులు వినడం కంటే నమూనాలను ప్రత్యక్షంగా చూడడం ద్వారా అధికంగా నేర్చుకోగలుగుతారని అన్నారు.చక్కటి ప్రదర్శనలను చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందిస్తు అ పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్, రమణరావు, పరీక్షల కమీషనర్ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం, ఎంఈవో లు ఎల్లయ్య, ఆనందరావు, రాజులు, యూసఫ్, రామస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోనారు.

### మరమ్మతు పనుల తనిఖీ

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19. (ప్రజాజ్యోతి).
శుక్రవారం కామారెడ్డి మున్సిపాలిటీలోని 15 వ వార్డులో గల వినాయక నగర్ లో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు మొదలగు వాటిని అత్యవసరంగా పునరుద్ధరణకు ఎస్డిఆర్ఎఫ్ క్రింద మంజూరు ఇచ్చిన పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు. శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించని కారణంగా సీరియస్ గా పరిగణించి వెంటనే సంబంధిత ఏరియా సానిటరీ జవాన్ మరియు ఇన్స్పెక్టర్లకు 24 గంటలలో సమాధానం తెలియ జేయుటకు షో కాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్,వర్క్ ఇన్స్పెక్టర్లు, శాంటె ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు రిలీఫ్ కిట్లు



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి):
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో ముంపుకు గురైన వరద బాధితులకు నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో కుటుంబ అవసరాలకు ఉపయోగపడే 35 రిలీఫ్ కిట్లను తహశీల్దార్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. మునుపెన్నడూ లేని విధంగా వరదలు సంభవించి తీవ్ర నష్టం కలిగిందని,వరద బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు రావడం జరిగిందని మండల చైర్మన్ దేశ బోయిన సాయిలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం.రాజన్న,జిల్లా వైస్ చైర్మన్ ఏ.నాగరాజు గౌడ్,సెక్రటరీ రఘుకుమార్, కరస్పాండెంట్ పివి నరసింహం,డివిజన్ చైర్మన్ రవీందర్ గౌడ్,మండల చైర్మన్ దేశ బోయిన సాయిలు,మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్,ఈసీ మెంబర్ దుందిగల్ల నర్సింలు, మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్,ఆర్ఐ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసికి సన్మానం



రామారెడ్డి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ నా రెడ్డి మోహన్ రెడ్డి ఇటీవల అమెరికా ప్రయాణం ముగించుకొని వచ్చిన సందర్భంగా కామారెడ్డి జిల్లా క్రీడా అధ్యక్షులు నర్సా గౌడ్,క్రీడ సంఘ సభ్యులు నా రెడ్డి మోహన్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.

## కాశీలో సహస్రచండీ యాగం, కోటి దీపోత్సవానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు ఆహ్వానం

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి)
కార్తీకమాసం సందర్భంగా కాశీలో విశిష్ట ఆధ్యాత్మిక వేడుకలు ప్రారంభం కానున్నాయి. పరమహంస పరివ్రాజకాచార్య 1008 గోవిందాశ్రమ దండి స్వామి దివ్యాశీస్సులతో, పరమహంస పరివ్రాజకాచార్య 1008 సుదర్శన ఆశ్రమ దండి స్వామి ఆధ్వర్యంలో 1800 మంది ట్రస్టు సేవా సభ్యులతో కలిసి సహస్రచండీ యాగం, రుద్రయాగం, కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ యాగానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను సుదర్శన ఆశ్రమ దండి స్వామి ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 11 నుంచి 15 వరకు జరిగే ఈ మహోత్సవాల్లో గంగా పూజ, యాగశాల అగ్ని ప్రతిష్ఠ, చండీ సప్తశతి పారాయణం, రుద్రహోమం, తులసి వివాహం, లక్షవత్తుల దీపోత్సవం, కోటి దీపోత్సవం విశేషంగా చేపట్టనున్నారు.



## అడ్కాస్ లింగమయ్య ఆలయానికి దేవత విగ్రహాలు

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) బాన్సువాడ నియోజకవర్గం, కోటగిరి మండలం బస్వాపూర్ సమీపంలోని లింగమయ్య గుట్టపై పునర్నిర్మాణం జరుగుతున్న లింగమయ్య ఆలయానికి శుక్రవారం దేవతవిగ్రహాలు చేరుకున్నాయి.ప్రముఖపారిశ్రామికవేత్త ముమ్మలనేని రాజశేఖర్ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం జరుగుతున్న శ్రీ లింగమయ్య ఆలయానికి దేవత విగ్రహాలు రాకతో నూతన శోభ సంతరించుకుంది.ఆంధ్ర ప్రాంతం లోని ప్రసిద్ధ శిల్పులతో ప్రత్యేక శిల్పకళలు చెక్కించిన ఈ విగ్రహాలు ఆలయ ఆభరణంలా నిలిచేలా తీర్చిదిద్దారు.స్థానికభక్తులు,గ్రామస్తులు విగ్రహాల రాక సందర్భంగా పూజలు నిర్వహించి, మంగళవాయిద్యాలు వాయిస్తూ స్వాగతం పలికారు.ఆలయ పునర్నిర్మా ణ పనులు ఇప్పటికే చివరి దశకు చేరుకోవడంతో, విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం ఆలయ మహాసమారోహం వైభవంగా జరగనుందని నిర్వాహకులు తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో, ముమ్మలనేని రాజశేఖర్ కుటుంబం కృషితో ఆలయం పునర్నిర్మాణం విశేష ఆకర్షణగా మారింది.లింగమయ్య ఆలయాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాము అనినిర్వాహకు లు పేర్కొన్నారు.



# పంచాయతీ కార్యదర్శి పై దాడికి పాల్పడిన నిందితుడిపై ఫిర్యాదు



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19. (ప్రజాజ్యోతి) జుక్కల్ మండలంలోని మహిబాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిపంచాయతీ విజయ్ కుమార్ పై దాడికి పాల్పడిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీకి పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో గ్రామాన్ని తమ భుజస్కందాలపై మోస్తున్న పంచాయతి కార్యదర్శి పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. మహిబాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ బుధవారం తన విధి నిర్వాహణ లో భాగంగా ఇంటి పన్నులు వసూలు చేసే క్రమంలో అదే గ్రామానికి చెందిన కారేగామ అశోక్ రెడ్డి అనే వ్యక్తి ఇంటికి వెళ్లాడని ఆ సమయంలో విధులకు ఆటంకం కలిగిస్తూ దుర్భాషలాడుతూ గ్రామస్తులు అందరి ముందే భౌతికంగా దాడి చేశారన్నారు. పంచాయతీ కార్యదర్శి పై దాడికి పాల్పడిన నిందితుడి పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మరియు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఫిర్యాదు చేసామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

## హెూంగార్డులకు రైన్ కోట్స్

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19.




కామారెడ్డి ఎస్ పి రాజేష్ చంద్ర శుక్రవారం పోలీసు కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఇటీవల వరదల సమయంలో సిబ్బంది చేసిన కృషిని ముఖ్యమంత్రి స్వయంగా అభినందించారని గుర్తు చేశారు. ఉత్తమ పని తీరుకు రివార్డులు, తప్పులకు శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హెూంగార్డులకు రైన్కోట్లు, ఉలెన్ జెర్సీలను ఎస్ పి అందజేశారు.

## బీబీపేట మండల వాసి..స్త్రీనిధి రాష్ట్ర బోర్డు కోశాధికారి

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19



బిబిపేట మండల సమైక్య అధ్యక్షురాలు సదాల స్రవంతి శ్రీనిధి రాష్ట్ర బోర్డు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సదాల స్రవంతి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ను కలిశారు. జిల్లా నుండి రాష్ట్రస్థాయి పదవికి ఎన్నికైనందుకు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్రవంతిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమెకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు పుష్పరాణి, అడిషనల్ ఆర్డీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మానసికంగా దృఢంగా మారాలి

భిక్కనూరు, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో "స్వస్థనారి" సశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి యమీమా ఆధ్వర్యం లో మానసిక వైద్యుడు రమణ, కోఆర్డినేటర్ రాహుల్ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. నిరాశ, నిస్పృహ తో బాధపడుతూ, మతిమరుపు, ఫిట్స్, మద్యపానానికి బానిస అయిన వారికి తగు సూచనలు చేస్తూ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో వచ్చిన 51 మందిని పరీక్షించి తగు సూచనలు ఇస్తూ మందులు పంపిణీ చేయడం జరిగింది. మహిళలు మానసికంగా ఎంతో శక్తివంతులు అయినప్పటికీ, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల వల్ల మానసిక ఒత్తిడికి గురై క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని, మహిళ మానసికంగా ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంతో సంతోషంగా ఉంటుందన్నారు. అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాలు ఇస్సన్నపల్లి, కాచాపూర్, రామేశ్వర్ పల్లి గ్రామాలలో వైద్యాధికారి యమీమా ఆదేశాలతో..'ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అమిత, పూజ మరియు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ విగ్రహానికి మరమ్మతులు

**ప్రజా జ్యోతి కథనంతో స్పందించిన మున్సిపల్ అధికారులు**



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19. బాన్సువాడ మండలంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద గల విగ్రహం శిథిలావస్థకు చేరింది ప్రజా జ్యోతి వరుస కథనాలతో ఎట్టకేలకు స్పందించిన మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేయించడం జరిగింది. చౌరస్తా నుండి పెద్ద ఎత్తున పెద్ద వాహనాలు ఎక్కువ ట్రాఫిక్ జాం ఉండడంతో విగ్రహం ఎప్పుడు పడుతదో అని దారిన వెళ్లే బాటసారులు ఆందోళన చెందేవారు ఎట్టకేలకు మున్సిపల్ కదిలిందని చెప్పుకోవచ్చు మరమ్మత్తులు మొదలుపెట్టడం గమనించిన ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాజ్యోతి ఎఫెక్ట్



## ధాన్యం వేలం

**- క్వింటాలుకు రూ.1590 దక్కించుకున్న స్కైలాబ్ గౌడ్**

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలో గత రబిలో వేసిన సన్నరకం వడ్లకు శుక్రవారం వేలం పాట వేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ వేలంలో పోచారం గ్రామానికి చెందిన స్కైలాబ్ గౌడ్ క్వింటాల్ ధాన్యం రూ.1590 దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో గత వర్షాకాలంలో వేసిన సన్నరకం చెందిన సుమారు 492 క్వింటాళ్ల దాన్యం మిగిలిపోయిందని,ఆ ధాన్యం విత్తనాలకు ఉపయోగకంగా లేకపోవడంతో శుక్రవారం వాటిని విక్రయించేందుకు వేలం పాట నిర్వహించగా ఏడుగురు వ్యాపారాలు ఈ వేలంలో పాల్గొనగా పోచారం గ్రామానికి చెందిన స్కైలాబ్ గౌడ్ దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విత్తనోత్పత్తి కార్పోరేషన్ చైర్మన్ రఘు,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్,మాల్తుమ్మెద విత్తనోత్పత్తి ఏడీఏ ఇంద్రసేన్,ఏవో ఆచరిత,ఏఈవో శ్యామ్ సుందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపు

గాంధారి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలోని భవితా సెంటర్లో శుక్రవారం రోజు ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు డాక్టర్ స్వాతి పాల్గొని, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఇంటి వద్ద సులభంగా చేయగలిగే వ్యాయామ పద్ధతులను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మరింత శ్రద్ధ చూపుతూ, ఇంటి వద్దే పద్ధతి ప్రకారం వ్యాయామాలు చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఎడ్యుకేటర్ విజయ్, రిసోర్స్ టీచర్ సాయన్న పాల్గొని తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘన సన్మానం

గాంధారి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)



గాంధారి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పదేళ్లకు పైగా సేవలందించి బదిలీపై వెళ్లిన ఐకెపి సీసీలు భూమయ్య, రాజయ్య, కాసర్ల రాజు, పాపిరెడ్డి, కొక్కొండ అంజయ్యతో పాటు గాంధారి నుంచి మెండోరాకు బదిలీ అయిన ఏపిఎం గంగరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐకెపి వివోఏ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీసీలు గొర్రె రాములు, కాంతిరెడ్డి, కాశీనాథ్ గౌడ్, బొల్లారం రాజయ్య, శేఖర్, సౌజన్య, రమేష్, రాథోడ్ రాజేశ్వర్, సేటు తదితరులు పాల్గొన్నారు. ప్రధాన అతిథులుగా గాంధారి ఏపిఎం ప్రసన్నకుమార్, ఐకెపి వివో ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ గౌస్ ఖాన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగా విక్రమ్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ రావు, మండల అధ్యక్షురాలు ప్రభావతి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి ప్రియా, ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి, కోశాధికారి లక్ష్మీ స్వప్న, సభ్యులు కవిత, భార్గవి, పుష్పలత, మయూరి, శ్రావణి, పద్మ, విమల, మహేశ్వరి, కవిత శ్రీనివాస్ గౌడ్, నిర్మల, సుజాత, సర్వాపూర్ రాజు, భీమ్రావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అకౌంటెంట్ సుధాకర్, అటెండర్ రాజులను కూడా ప్రత్యేకంగా సన్మానించారు.

## నేరల్ తండాలో పోషకాహార ప్రతిజ్ఞ

గాంధారి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)
జాతీయ పోషణ మాసం సందర్భంగా గాంధారి మండలంలోని నేరల్ తాండా అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తండ్రులు, సంరక్షకులు, మగవారికి ఆహార తయారీపై ప్రతిజ్ఞ చేయించి వంటకాల పోటీలు నిర్వహించారు. కుటుంబ సభ్యులందరికీ సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పోషకాహార లోపం లేకుండా ప్రతి ఒక్కరూ ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, పాలు, పండ్లు వంటి ఆహార పదార్థాలను ప్రతిరోజూ ఆహారంలో తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, పాఠశాల ప్రిన్సిపాల్ సేవ్లా రాజ్యాలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బస్సి రవీందర్, రాథోడ్ సుభాష్, హిరాలాల్, జబ్రు, ఈశ్వర్, ఆమ్రు తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ ను తొలగించాలి

**-ఎంపీడీఓ కు వినతి పత్రం**

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి):
జప్తి జానకంపల్లి గ్రామపంచాయితీ కారోబార్ ను విధుల నుంచి తొలిగించాలని శుక్రవారం ఎంపీడీఓ లలిత కుమారికి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామా పంచాయితీ కారోబార్ జోడు పోచయ్య గ్రామంలోని గ్రామా పంచాయితీ స్థలాన్ని అక్రమంగా తన పేరుపై మార్చుకొని,తన పెద్ద నాన్న కుమారుడైన జోడు దుర్గయ్య భార్య మహేశ్వరి పేరిట 100 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని,ఇదే విషయంపై గ్రామా సభలో గ్రామస్థులందరు అడగడంతో కారోబార్ నా ఇష్టారాజ్యాంగ చేసుకుంటా మీరెవరు నన్ను అడగడానికి అంటున్నాడని,గ్రామా సభలోనే గ్రామానికి చెందిన జోడు నర్సింలుపై దాడి చేసి దుర్భాషలాడాడని,కారోబార్ పేరుతో గ్రామంలో అక్రమాలకు పాల్పడుతున్నాడని దింతో అతనిపై చర్యలు తీసుకోని విధుల నుంచి తొలిగించాలని గ్రామస్థులు వినతి పత్రంలో పేర్కొన్నారు.



## అక్రమ గంజాయి సాగు పట్టివేత



రామారెడ్డి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి ఎస్సై ఆర్. లావణ్య ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ సిబ్బంది. వ్యవసాయ అధికారులు, వీడియో గ్రాఫర్‌తో కలసి స్కూల్ తండా గ్రామంలో సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించగా, స్థానిక వ్యక్తి గంగవత్ రాజేందర్( 44)వృత్తి వ్యవసాయం,గ్రామం స్కూల్ తండా తన ఇంటి పెరట్లో అక్రమంగా 25 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు పంచుల సమక్షంలో ఆ మొక్కలను పీకివేసి, ఒక గోనె సంచిలో ప్యాక్ చేసి, సీల్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిందితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ కూడా స్వాధీనం చేయబడింది. వ్యవసాయ అధికారి జి. శ్రీనివాస్ పరిశీలనలో మొక్కలు నిజంగా గంజాయి మొక్కలేనని నిర్ధారించారు. నిందితుడు విచారణలో తాను వ్యక్తిగత వినియోగం, అమ్మకాల కోసం గంజాయి సాగు చేస్తున్నట్లు అంగీకరించాడు.అని స్థానిక ఎస్సై తెలిపారు.

## రాహుల్ ప్రియాంక గాంధీ సేన జిల్లా అధ్యక్షుడిగా సభావత్ అనిల్ నాయక్



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)
రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్) కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎల్లారెడ్డి మండలానికి చెందిన సభవత్ అనిల్ ను నియమిస్తూ...శుక్రవారం ఉత్తర్వులు జారీచేసిట్లు రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్) జాతీయ ఉపాధ్యక్షుడు, దక్షిణ భారత ఇంచార్జ్ లయన్ డాక్టర్ అన్నం వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పట్ల, ముఖ్యంగా రాహుల్, ప్రియాంక గాంధీ కోసం నీతి నిజాయితీగా పని చేస్తూ...రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేందుకు తన వంతు కృషి చేస్తాను అన్నారు.

## వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి : డిఎంహెచ్ఓ రాజశ్రీ

రెంజల్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ):
రెంజల్ మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు డి ఎం హెచ్ ఓ డాక్టర్. రాజశ్రీ ఆధ్వర్యంలో రెంజల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్. రాజశ్రీ మాట్లాడుతూ రెంజల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 188 మంది సమస్యలతో బాధపడుతున్న రోగులను అన్ని రకాల వైద్య నిపులు పరీక్షించారని అన్నారు. రోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి పంపే విధంగా చర్యలు చేపట్టారు. ఈ శిబిరము సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 నిరంతరం కొనసాగుతుందని సూచించారు. వ్యాధుల బారిన పడిన రోగులు ఉచిత మెగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వినయ్ కుమార్, షాహిస్త ఫిర్దోస్, ఆరోగ్య విస్తరణ అధికారి కరిపే రవీందర్, సూపర్వైజర్ మలంబి, ఎంఎల్ఎహెచ్పి ప్రమోజిత, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది రామకృష్ణ, పవన్, మోహిజ్, స్నేహ సొసైటీ టీం శంకర్, కుమార్, ఆశ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 22న సబ్ జూనియర్స్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి
కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేదీ 22- 09 -2025 రోజున ఉదయం 10 గంటలకు కామారెడ్డి సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో సబ్ జూనియర్స్ బాల, బాలికల కబడ్డీ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణాల భాస్కర్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు కామారెడ్డి జిల్లా జట్టుకు ఎంపిక అయిన బాల ,బాలికల కబడ్డీ క్రీడా జట్లు ఈనెల 25-9-20025 నుండి 28-09-20025 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి 35వ సబ్ జూనియర్స్ పోటీలలో పాల్గొంటారు.

## బంజారా నాయకులు ముందస్తు అరెస్ట్




ఎల్లారెడ్డి సెప్టెంబర్- 19(ప్రజా జ్యోతి)
బంజారాలను ఎస్టీ చెబుతానుండి తొలగించాలని కుట్ర చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాబూరావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హైదరాబాద్ లోని గిరిజన ఆత్మ సభకు బయలుదేరుతున్న ఎల్లారెడ్డి బంజారా నాయకులను ఎల్లారెడ్డి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన వారిలో ఏఐబిఎస్ఎస్ మండల అధ్యక్షులు ఖోల రాములు నాయక్, జనరల్ సెక్రెటరీ సభావట్ సర్దార్ నాయక్, గిరిజన నాయకుడు మాజీ మండల అధ్యక్షులు రాథోడ్ లింబేష్ నాయక్ ఉన్నారు.

## దేవుని పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్యాంప్



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి
స్వస్ట్ వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంకు అపురూప స్పందన వస్తుందని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోహముజీబ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ జోహ కంటి వైద్యాధికారి డాక్టర్ కిషన్ రావు ఆధ్వర్యంలో స్వస్ట్ వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంకు అపురూప స్పందన వస్తుందని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ జోహాముజీబ్ తెలిపారు. ఈనెల 17 తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు షుగర్ , బిపి, గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు, కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు కంటి వైద్య డాక్టర్ కిషన్ రావు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వ్యాధిగాస్తుల కొరకు టీబి, మలేరియా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ నవనిత, సుమలత, ఫార్మసీ ఆఫీసర్స్ సంధ్య, దీప్తి %ూచీమీా% విమల, ఆసియా, ఆశా వర్కర్స్ పావని, మల్లేశ్వరి, లక్ష్మి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## వరదకు కొట్టుకుపోయిన రోడ్లు, వంతెనల మరమ్మతులో ప్రభుత్వం విఫలం

**బారాస నేతలు**

ఎల్లారెడ్డి సెప్టెంబర్-19(ప్రజా జ్యోతి)
గత నెలలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు పంటలు పూర్తిగా ధ్వంసమైన విషయం అందరికీ తెలిసింది, కానీ గత నెల నుండి ఇప్పటివరకు రోడ్ల మరమ్మత్తులు వంతెనల మరమ్మతులలో అధికారులతో పాటు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బారాస నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫామ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...గత నెలలో జరిగినటువంటి విపత్తులో రైతులు వేసిన పంటలు పూర్తిగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎల్లారెడ్డి నుండి మెదక్, బాన్సువాడ, కామారెడ్డి, నిజాంసాగర్ దారులన్నీ నీటితో మునిగిపోవడంతో రవాణా పూర్తిగా స్పందించింది. దీనివల్ల ప్రజలు తీవ్ర ఆస్తి పంట నష్టం జరిగి బాధలో ఉన్నా కూడా ప్రభుత్వం ఎలాంటి త్వరితగతమైన చర్యలను చేపట్టలేదని బారాస ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు నర్సింలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సాయిలు, శ్రవణ్ కుమార్, ఇమ్రాన్, అరవింద్ గౌడ్, రాజయ్య,సొసైటీ డైరెక్టర్ దేవదాస్, అరవింద్ గౌడ్, యువజన నాయకుడు దయాకర్ దళిత నాయకుడు బబ్లు, పృథ్వీరాజ్,నాగరాజ్ రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలక వర్గం సమావేశం



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 19,ప్రజా జ్యోతి
కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం రోజున చైర్మన్ పాలెపు నర్సయ్య అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించరు పలు అంశాలపై చర్చించడం జరిగింది. జూన్ , జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలను చదివి వినిపించడం జరిగింది. మార్కెట్ యార్డు ఆవరణలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. రాబోయే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయాల్సిన పరికరాల గురించి చర్చించడం జరిగింది.వైస్ చైర్మన్ సుంకేట్ బుచ్చన్న, డైరెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యం

మాక్లూర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి )
రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని అమ్రాద్ తండా గ్రామంలో శుక్రవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, సొసైటీ చైర్మన్ బురోళ్ల అశోక్, వెంకటేష్ రావు, మాజీ సొసైటీ చైర్మన్ దయాకర్ రావు, యూత్ అధ్యక్షులు వినోద్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా బైరి రవి

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్ 19. ఇందల్వాయి గ్రామ మున్నూరు కాపు సంఘాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందల్వాయి గ్రామ శాఖ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గా బైరి రవినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా నియమితులైన రవి మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తలపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సంఘ అభివృద్ధి కోసం సభ్యులందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి గొంగ గంగాధర్, ఉపాధ్యక్షులు ఉప్పల్వాయి శంకర్, గురిజాల నవీన్, కార్యదర్శిలు ఉప్పల్వాయి రఘుపతి, కోశాధికారి బిక్కె సాయిలు, ఎన్నుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రాజన్న. గట్టు కడారి. మాజీ సర్పంచ్ దశరథ్. తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఓసీ చెక్కు పంపిణీ



రెంజల్, సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి ) : రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామంలో లబ్ధిదారుడికి నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిబిలోలి గ్రామానికి చెందిన ప్రశాంత్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా చికిత్స నిమిత్తం నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్తిక యాదవ్, కుద్దూస్, నర్సన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్

మోర్తాడ్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి) భారతదేశంలో ఉన్నటువంటి వివిధ భాషలు మతాలు పండుగలు ఆచార వ్యవహారాలు వంటకాలు అందరికీ తెలిసే విధంగా ఒకే దేశం ఉత్తమదేశం అన్న నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే కార్యక్రమం చాలా గొప్పదని మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ రావు అన్నారు. శుక్రవారం పిఎంశ్రీ పథకంలో భాగంగా ఏరుగట్ల ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ హర్యానాకు సంబంధించిన ఆచార వ్యవహారాలను వంటకాలను మరియు అక్కడి భాషను విద్యార్థులు చాలా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే ఆదేశం గొప్ప స్థానాన్ని ఆక్రమిస్తుందని దానిలో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. దీనిలో భాగంగానే విద్యార్థులు వేసిన చిత్రాలు అందరిని అలరించాయి. అదేవిధంగా వారు చేసిన తెలంగాణ హర్యాన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో చాట్ ఎక్సిబిషన్ ఏర్పాటు చేశారు. హర్యానా సంస్కృతి తెలంగాణ సంస్కృతి కి చెందిన వివిధ చిత్రాలను ఉపాధ్యాయులు విద్యార్థులు దర్శించి చిత్రాలను వేసినటువంటి విద్యార్థులను అభినందించారు తెలంగాణ హర్యానా సంస్కృతికి చెందినటువంటి వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ ని ఏర్పాటు చేశారు ఉపాధ్యాయులు విద్యార్థులు తయారు చేసినటువంటి తీపి వంటకాలని కొనుగోలు చేసి రుషి చూసి ఆ వంటకాలని తయారు చేసినటువంటి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ నాగరాణి పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్ ప్రసాద్ రాజశేఖర్ సమత విజయ్ ఎస్ శ్రీనివాస్ రాజనర్సయ్య గంగాధర్ ప్రవీణ్ శర్మ కే శ్రీనివాస్ గంగా మోహన్ నరేష్ ట్వింకిల్ కోమలి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ప్రోత్సహించి తెలివితేటలు పెంచేలా చేయాలి

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 (ప్రజా జ్యోతి)
సమాజంలో అన్ని దానాలకన్నా విద్యా దానం అత్యున్నతమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. శుక్రవారండిచ్ పల్లి మండలంలోని ధర్మారం (బి) శివారులో, నిజామాబాద్ జిల్లా ట్రస్మా (ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన గురు పూజోత్సవం సందర్భంగా జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన.. దేవుని తర్వాత తల్లిదండ్రులు, ఆ తర్వాత సమాజంలో గురువులను పూజిస్తారని,భావి భారత పౌరులను తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులేనని, భూదానం, గో దానం, అన్నదానం చేసినా, అన్నిటికన్నా గొప్పది విద్యాదానం అని పేర్కొన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బీద, బడుగు వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖకు 22 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు వందల సంఖ్యలోచదువుతున్నారని, తల్లిదండ్రులు ఎంతో ఆశతో పంపిస్తున్నారని, మార్కులు ర్యాంకులు మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వ వికాసం కలిగేలా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. తరగతి గదుల్లో ప్రతిభావంతులతో పాటు బుద్ధి మాంద్యం కలిగిన విద్యార్థులు కూడా ఉంటారని, వారిని సమూహ చర్చల ద్వారా ప్రోత్సహించి తెలివితేటలు పెంచేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు జయసింహ గౌడ్, రజినీకాంత్, ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన రెంజల్ మొండివాగు రహదారి

. **రాకపోకలకు ఇబ్బంది పడుతున్న వాహనదారులు.**
. **పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు.**



రెంజల్, సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి ):
రెంజల్ మండల కేంద్రంలో గల మొండి వాగు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువైపు వెళ్లాలంటేనే ప్రాణాలను అరచేతులో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డు బాగు కోసం ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని రోడ్డును దాటే క్రమంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి రోడ్డుకు తగిన పరిష్కారం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఫారెస్ట్ అధికారికి ఘన సన్మానం

నిజాంబాద్ రూరల్: సెప్టెంబర్, 19 (ప్రజా జ్యోతి)
ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పట్టా పొందిన సిరికొండ ఫారెస్ట్ అధికారి మాలవత్ రాజేందర్ ను శుక్రవారం సిరికొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో బంజారా నాయకులు సన్మానించారు. వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉద్యోగం చేస్తూ పీహెచ్డీ పట్ట పొందడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో బంజారా మండల అధ్యక్షుడు రూప్ సింగ్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు రవి, వర్జిన్ తాండ గ్రామ శాఖ అధ్యక్షుడు మోజీ రామ్, శివరాం, ఎఫ్ ఆర్ ఓ రవీందర్ డిప్యూటీ గంగారం ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి బ్రాంచ్ పోస్ట్ పెన్షన్ డబ్బులు 8 లక్షలు రికవరీ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 (ప్రజా జ్యోతి)
మాకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో పనిచేస్తున్న బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ బండి నరేందర్ 30-8- 2025 నాడు తాను పెన్షన్ పంపిణీ కోసం 29- 8 -2025 నాడు తెచ్చుకున్న 8 లక్షల రూపాయలు అదే రాత్రి దొంగిలించబడినట్లు ఫిర్యాదు చేయగా నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా టెక్నికల్ సాక్షాలు ఆధారంగా నిందితులను గుర్తించి విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అరెస్టు చేసి శుక్రవారం ఏసిపి రాజ వెంకటరెడ్డి విలేకరుల ముందు హాజరపరచి నిందితుల గురించి వివరించారు.నిందితుడు పత్తిసాయికుమార్ గత 3 సంవత్సరాలుగా ముబారక్ నగర్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తున్నాడు. తన ఉద్యోగ రీత్యా ప్రతి పోస్ట్ ఆఫీస్ కి సంబంధించిన పెన్షన్ డబ్బులు ఎప్పుడు తీసుకొని వస్తారు, వాటిని ఎక్కడ ఉంచుతారు అన్న సమాచారం అతనికి తెలుసు. ఈ కారణంగా సాయికుమార్ కు పెన్షన్ డబ్బులు కాజేయాలనే ఆలోచన కలిగింది. తన దగ్గరి స్నేహితుడు, అదే గ్రామానికి చెందిన కొండమొల్ల రాకేష్ కు ఈ పథకం వివరించగా, రాకేష్ కూడా అంగీకరించాడు 2025 ఆగస్టు 29వ తేదీన సాయికుమార్ కు పరిచయం ఉన్న సహోద్యోగి మామిడిపల్లి %దీూవీ% నరేంద్ర పెన్షన్ పంపిణీ కోసం 8 లక్షల రూపాయలు నిజామాబాద్ ఆఫీస్ నుండి తెచ్చి తన ఇంట్లో ఉంచుకున్నాడు అనే విషయం సాయికుమార్‌కు తెలిసింది.అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరూ మామిడిపల్లి గ్రామానికి వెళ్లి, పథకం ప్రకారం రాకేష్‌ను గుర్తు తెలియని వ్యక్తిగా నరేంద్ర ఇంట్లో ఆశ్రయం పొందేలా చేశాడు. రాత్రి అందరూ నిద్రపోయిన తర్వాత, రాకేష్ అక్కడి నుండి పెన్షన్ డబ్బులు గల బ్యాగ్‌ను దొంగిలించి, సాయికుమార్ వద్దకు తీసుకెళ్లాడు. తరువాత ఇద్దరూ కలసి డబ్బులు ఎవరికి అనుమానం రాకుండా సాయికుమార్ ఇంట్లో దాచిపెట్టారు. మక్లూర్ పోలీసులు సమయోచితంగా చర్యలు తీసుకోవడంతో మొత్తం నగదు తిరిగి రికవరీ చేయబడింది. నిందితులను అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానంలో రిమాండ్ కు హాజరు పరిచారు. అయితే ఇట్టి కేసులో అత్యంత చాకచక్యంగా పక్కా సాంకేతిక ఆధారంతో నార్త్ రూరల్ సీఐ శ్రీ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇట్టి కేసును చేదించడంలో కృషిచేసిన, శ్రీ ఎం. రాజశేఖర్, ఎస్ఐ మక్లూర్ మరియు సిబ్బంది రాజేశ్వర్, రాజారెడ్డి, రాకేష్, దత్తద్రి గౌడ్, రాజు, చరణ్, ఐటి కోర్ సిబ్బంది సాగర్, సందీప్ లను అభినందించడం జరిగింది.

# బంజారా నాయకుల ముందస్తు అరెస్ట్

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి) బంజారాలను ఎస్టి జాబితా నుండి తొలిగించాలని కుట్ర చేస్తున్న సోయం బాబూరావు,తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ,హైదరాబాద్ గిరిజన ఆత్మ గౌర సభకు బయలుదేరుతున్న బంజారా నాయకులను శుక్రవారం నాగిరెడ్డిపేట్ పోలీసులు



ముందస్తు అరెస్ట్ చేసారు.అరెస్ట్ అయిన వారిలో ఏఐబిఎస్ఎస్ మండల అధ్యక్షుడు దేవాసోత్ రమేష్ నాయక్ జనరల్ సెక్రెటరీ విట్టల్ నాయక్ ఉన్నారు.

# జాతీయ పోషణ మాసం

రామారెడ్డి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) అంగన్వాడి సెంటర్ లలో ఇంటింటా పోషణ సంబరాలు, ఈ నెల 17 నుండి వచ్చే నెల 16 వరకు ప్రభుత్వ సంక్షేమ పథకం జాతీయ పోషణ మాసం ను ఘనంగా నిర్వహించుటకు గాను ప్రతి అంగన్వాడి సెంటర్ లలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని, నిర్వహిస్తూ వాళ్ళ పరిధిలో ఉన్న క్లస్టర్ల లబ్ధిదారులకు అవగాహన, సూచనలు, ఆరోగ్యం పై ఆహారంపై సంరక్షించుకునే సందర్భం పై జాతీయ పోషణ మాసం ప్రభుత్వం ఈ నెల రోజుల పాటు నిర్వహిస్తోంది. ఈ పోషణ మాసంలో జంక్‌ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటూ

ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యతో పాటు, శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక చర్యలు తీసుకోవాలని జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు, అలాగే చక్కెర, ఉప్పు, నూనె వాడకం పై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. అదేవిధంగా ప్రజల్లో సక్రమమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో ప్రతి ఇంటికీ పోషణ సందేశం తీసుకెళ్లాలని సదుద్దేశంతో పోషణ మిషన్ లో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా కుటుంబాల్లో పోషకాహారం పై సమగ్ర అవగాహన కలిగించాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశం.వోకల్ ఫర్ లోకల్ నినాదంతో గ్రామీణ స్థాయిలో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించి ఆత్మనిర్భరతను పెంచే కార్యక్రమాలు కూడా ఇందులో భాగంగా నిర్వహించాలి. టెక్నాలజీ వినియోగంతో గ్రామస్థాయిలోనూ పోషణ డేటాను సేకరించి, వాటిపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుంది.మెగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ పోషణ మాస కాలంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వ సూచనల మేరకు పోషణ తెలంగాణ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించి,ప్రతి గ్రామం,ప్రతి కుటుంబంలో ఈ చైతన్యం పెంపొందిస్తూ ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసి, ఆరోగ్య తెలంగాణకు బాటలు వేసే దిశగా పోషణ మాసంలో భాగంగా ప్రతి రోజు చేపట్టాల్సిన కార్యక్రమాల కు అనుగుణంగా ఆయా కార్యక్రమాలను మంత్రి సీతక్క ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో చేపట్టాలని సూచించిన సందర్భంగా ఈ కార్యక్రమాల్లో లబ్ధిదారులు చురుకైన పాత్ర వహించాలని విజ్ఞప్తి చేశారు. పోషన, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో ఈ పోషణ మాసం కీలక పాత్ర పోషిస్తుందని ప్రతిజ్ఞ భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, ఆయా పాఠశాలల టీచర్ లు, హెల్పర్ లు, లబ్ధిదారులు, చిన్నపిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# అహింసాయుత ఉద్యమ వీరుడు..!

## జతారా తానా భగత్

**గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక వ్యవస్థాపకులు**



రామారెడ్డి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) స్వాతంత్ర్యోద్యమంలో అహింసా యుతమైన ఉద్యమాన్ని నడిపిస్తూ ఆంగ్లేయులను ఎదుర్కొన్న గొప్ప వ్యక్తి జతారా తానా భగత్. ఝార?ండ్ లో భగవాన్ బిర్సాముండా పోరాటం తరువాత అక్కడి ఆదివాసీ తెగలచే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమానికి తానా భగత్ నాయకత్వం వహించాడు. ఈయన పిలుపుతో 1912లో ఒరాన్ వీర తెగలు బ్రిటిష్ వారికి పన్నులు చెల్లించడానికి, కూలీలుగా పని చేయడానికి నిరాకరించారు. ఈ విధంగా ఒక ప్రత్యేక సహాయ నిరాకరణ ఉద్యమాన్ని జతారా ప్రారంభించాడు. జతరా టానా భగత్ 1888లో సెప్టెంబరులో ఝార?ండ్ గుమ్లా జిల్లాలోని విషున్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింగ్రి నవటోలి అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి పేరు కోదల్ ఒరాన్ మరియు తల్లి పేరు లిబ్రీ బాయి. పూజ పునస్కారాలు చేసుకుంటూ దైవ నామస్మరణలో ఉండటం టానా భగత్ నిత్యకృత్యం. తన పుట్టుక ధర్మం గూర్చి చెబుతూ " ధర్మ రక్షణ కొరకు భగవంతుడు ఇంగ్లీషు వారిని, జమీందారులను తరిమికొట్టమని నన్ను ఆజ్ఞాపించాడు' అని తరచూ గుర్తు చేస్తుండేవాడు.భగత్ 1912 నుండి 1914 వరకు బ్రిటిష్ పాలన మరియు భూస్వాములకు వ్యతిరేకంగా అహింసాయుత సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించాడు. ఒరాన్ తెగలను ఏకం చేయడానికి వారిలో నైతిక బలాన్ని నింపాడు. వారిలోని దురలవాట్లను, మూఢనమ్మకాలను దూరం చేస్తూ వారిలో భక్తి బోధన చేశాడు. ' దేశం నుండి బ్రిటిష్ వారిని, భూస్వాములను తరిమికొట్టండి. మీ భూములను ఆక్రమించిన వ్యాపారులను, భూస్వాములను బహిష్కరించండి' అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చాడు. "దేశ ప్రజల ప్రాణాలను బలిగొంటూనే.. ప్రత్యేకించి గిరిజన తెగలను దోచుకుంటున్న ఈ బడా చోరులను దేశం నుంచి వెళ్లగొట్టడంలో మనం కలిసి ముందుకు సాగుదాం" అని గానం చేసేవాడు. దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, దేశం నుంచి వారిని తరిమి కొట్టేందుకు అనేక కీర్తనలు పాడేవాడు. అందుకే ఇతనికి జతారా తానా భగత్ అనే పేరు వచ్చింది. తన తెగలకు చెందిన పాటలు పాడుతూ కీర్తనలు చేస్తూ అహింసా ఉద్యమం నడపడంతోనే ఆయన ఉద్యమం తానాభగత్ ఉద్యమంగా ప్రసిద్ధి చెందింది.తానా భగత్ చెప్పినట్లు ఉద్యమ అనుచరులు, గిరిజనులు కలిసిమెలసి ప్రభుత్వ పనులకు రాకుండా, భూ రెవెన్యూ చెల్లించకుండా, ఇక సహాయ నిరాకరణ చేస్తూ.. కీర్తనలు చేసేవారు. ఈ సహాయ నిరాకరణ ధోబీటోలీ గ్రామం నుండి ప్రారంభించబడింది. గిరిజన కూలీలు ప్రభుత్వ నిర్మాణ వనులలో పనిచేయడానికి నిరాకరించడంతో బ్రిటిష్ ప్రభుత్వం జతారా తానా భగత్ తో కలిపి ఏడుగురు గిరిజనులను అరెస్టు చేసి కొన్ని రోజుల తరువాత విడుదల చేసింది. దాంతో ఉద్యమం ఇంకా ఊపందుకుంది. గాంధీజీ అహింసా సత్యాగ్రహాన్ని ఆచరణాత్మకంగా అనుసరించాడని గిరిజన రచయితలు ఆలస్యంగానైనా వెల్లడించారు.1940వ దశకంలో తానా భగత్ ఉద్యమకారులలో ఎక్కువమంది గాంధీజీ సత్యాగ్రహంలో చేరి జాతీయ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. తానా భగత్ ఉద్యమానికి ప్రధాన రూపశిల్పి అయిన జతారా టానా భగత్, 1945 లో జరిగిన పోలీస్ కాల్పుల్లో అమరుడయ్యాడు. ఆ తరువాత ఆ ఉద్యమం మరింతగా ఊపందుకుంది. ఆయుధాలను పట్టకుండా, తుపాకులను పేల్చకుండా, సమాజాన్ని చైతన్యపరిచి ఆంగ్లేయులను ఎదుర్కొన్నారు జతారా ఉద్యమ నాయకులు. ఇటువంటి వందలాది మంది స్వతంత్ర సేనానుల ప్రయత్నంతో భారతదేశం ఆంగ్లేయుల బానిసత్వం నుండి విముక్తి పొందగలిగింది అని సగర్వంగా చెప్పుకోవడమే వారికిచ్చే ఘన నివాళీ.